# అరుణ మహిళా మండలి

(స్వచ్ఛంద సేవా సంస్థ)

రిజిష్టర్ నెం. 122/1998





# కరదీపిక








## వృద్ధ అనాధలకు ఆశాజ్యోతి

సొసైటీ ప్రెసిడెంట్ : శ్రీమతి ఎం. సీతారత్నం

# 20-4/1-124బి, న్యూరాజరాజేశ్వరిపేట, అమ్మవారి గుడిదగ్గర, విజయవాడ-15

**Contact No. : 9347339754, 8341360846**

E-mail : arunaoldagehome.org@gmail.com, Website : www.arunaoldagehome_org

"ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న"

# అరుణ మహిళా మండలి ఆశయాలు



'అరుణ మహిళా మండలి' మొదట చిన్న చిన్న ప్రజాహిత కార్యక్రమాలతో ప్రారంభించడం జరిగింది. వృద్ధులను ఆదుకోవాలి, వారికోసం ఏమైనా చేయాలనే మా నాన్న గారి కోరిక. అలాగే సామాజికసేవ చేయడమంటే నాకు చాలా ఇష్టం. ఈ రెండు కారణాల వలన 2003 సం॥లో 'వృద్ధుల ఆశ్రమము'ను ప్రారంభించాను. అప్పటి నుండి నేను ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాను. అప్పుడు ఆశ్రమాన్ని నిర్వహించడం కోసం రూ.10లక్షలు అప్పు చేయవలసివచ్చింది. ఈ కారణముగా నా కుటుంబం తిండి కూడా లేని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉండేది.

అప్పుడు 'ఎస్.వి.ఆర్. హౌసింగ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్' మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సారేపల్లి శరత్‌బాబుగారు పరిచయం అయ్యారు. మా రియల్ ఎస్టేట్‌లో ప్లాట్స్‌ను అమ్మడంద్వారా వచ్చే డబ్బుతో ఆశ్రమాన్ని నిర్వహించవచ్చు. నేను మీకు ఎక్కువ ఆదాయం వచ్చేలా సహాయం చేస్తానని అన్నారు. ఆ విధంగానే ప్లాట్స్‌ను అమ్మడంద్వారా, శరత్‌బాబు గారి ప్రోత్సాహంతో అప్పుగా ఉన్న రూ.10 లక్షలు తీర్చగలిగాను. ఇప్పటికీ ఎస్.వి.ఆర్. సంస్థ ప్లాట్స్‌ను అమ్ముతూనే ఉన్నాను.



2007 సం॥లో 'అనంతలక్ష్మీదేవి సేవా సంఘం' అధ్యక్షులు అప్పలరాజుగారు పరిచయం అయ్యారు. ఆయనకూడా నన్ను ఆదుకున్నారు. 'వసుధ ఫౌండేషన్'వారు ఆశ్రమం నిర్వహణ నిమిత్తం మాకు సంవత్సరానికి రూ. 20 వేలు ఇస్తున్నారు. అప్పలరాజుగారు సహాయం చేయడమేగాక, దాతలను సహాయం చేసే నిమిత్తం ఆశ్రమానికి పంపేవారు.

2008 సం॥ నుండి లైన్స్ క్లబ్, వాసవి క్లబ్, రోటరీ క్లబ్‌లవారు మా ఆశ్రమానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తూవున్నారు. అలాగే వివిధ కళాశాలల విద్యార్థులు మాకు ఆర్థిక సహాయాన్ని చేస్తున్నారు. అనేక మంది దాతలు కూడా ఆర్థిక సహాయం చేస్తున్నారు.



ప్రస్తుతం మా ఆశ్రమానికి దాతలు చేస్తున్న సహాయం వలన ఆశ్రమ నిర్వహణకు, తిండికి, బట్టలకు మాత్రమే సరిపోతున్నాయి. కానీ ప్రతీనెలా రూ.15 వేలు అద్దెను

"అన్ని దానములకన్నా అన్నదానము మిన్న"

"ఆకలిని కులం, మతంతో చూడరాదు - మానవత్వంతో మాత్రమే చూడాలి"

కట్టవలసివస్తుంది. అది భారంగా ఉంటుంది. స్టాఫ్‌కి జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నాను.

ఈ అద్దె భారాన్ని తగ్గించేందుకు వృద్ధ ఆశ్రమానికి ఒక 120 చ.గ. సొంత గృహాన్ని ఏర్పాటు చేసుకోవాలనే సదుద్దేశ్యానికి రావడం జరిగింది. దీని ఖరీదు రూ. 22 లక్షలు. ఈ స్థలాన్ని కొనుగోలు చేయడానికి దాతలు ముందుకు వచ్చి, వృద్ధులు సొంత ఆశ్రమం నిర్మించుకునేందుకు ఆర్థికంగా సహాయ సహకారాలను అందించవలసినదిగా తమను వినమ్రంగా కోరుచున్నాను.

## సంస్థ నిర్వహించిన అనేక కార్యక్రమాల వివరాలు

**'అరుణ మహిళా మండలి'** ఆధ్వర్యంలో వృద్ధులకు అనేక సేవా, సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. అందులో ఉదాహరణకు కొన్ని-



ఈ సంస్థ ప్రారంభించినప్పటి నుండీ ఆర్థికంగా వెనుకబడిన మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేట్లు చేస్తున్నారు. మహిళలకు సులువుగా నేర్చుకోగలిగే కుట్టుమిషన్ వంటి వాటిలో శిక్షణను ఇప్పించి, మహిళలు స్వశక్తిపై నిలబడి, వీరు మరికొంతమందికి నేర్పిస్తూ, వారికి ఉపాధి దొరికేలా చేయూతను యిస్తున్నారు.



పాత రాజీవ్‌నగర్‌లోని సర్వశిక్షాభియాన్ ఆర్.బి.సి. క్యాంపు కార్యాలయంలో అరుణ మహిళా మండలి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, హాస్టల్‌లో వున్న పేద విద్యార్థులకు దుస్తులను, మెటీరియల్‌లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులచే దేశభక్తి గేయాలు, నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లను పంచిపెట్టారు.




అరుణ మహిళా మండలి వృద్ధుల ఆశ్రమం ఆవరణలో బాలలదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. హెచ్.ఐ.వి. / ఎయిడ్స్‌వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, వృద్ధులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు.

"దానం చేసి, చేయూతనిచ్చేవారు దేవునితో సమానం"

## "ఈరోజు మీరుచేసే దానం - రేపటి మీ పిల్లల అభివృద్ధికి మార్గం"



'వృద్ధుల దినోత్సవం' సందర్భంగా అనేక మంది వృద్ధులను సత్కరించడం జరిగింది. బోగి సందర్భంగా చిన్న పిల్లలను బోగిపళ్లను పోయించడం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.

అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి మందులను, బట్టలను, దుప్పట్లను పేదవారికి పంచడం జరిగింది. ఎందరో కన్నపిల్లల ఆదరణకు నోచుకోని వృద్ధులను చేరదీసి వారికి అన్నీ తామై సాకుతున్నారు "అరుణ మహిళా మండలి" సభ్యులు. ఈ సంస్థలోని సభ్యులందరినీ ఒక త్రాటిపై నడిపిస్తూ, అందరిలోనూ సేవా తత్పరుతను నింపుతున్నారు సంస్థ నిర్వాహకురాలు శ్రీమతి ఎం. సీతారత్నం.




అరుణ మహిళా మండలి ద్వారా వివిధరకాల వికలాంగులకు వారికి చేతనైనంత వరకు ఆర్థిక సహకారాన్నిఅందిస్తున్నారు. ఎందరో పేద విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను ఇస్తున్నారు.

దాతలు సేవాభావంతో ముందుకువచ్చి వీరు నిర్వహిస్తున్న వృద్ధ ఆశ్రమానికి ఆర్థిక పరిపుష్టికి చేయూతను అందించాలని కోరుతున్నారు.

ఎందరో దాతల సహకారంతో అరుణ మహిళా మండలి ముందుకు సాగుతూ, పేద ప్రజానీకం కోసం సామాజిక, సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందులకుగాను శ్రీమతి ఎం. సీతారత్నం గారికి 2000 సం॥లో 'భారతీయ దళిత సాహిత్య అకాడమీ'వారు "విరంగణ సావిత్రిబాయి ఫూలే" ఫెలోషిప్ అవార్డును ఢిల్లీలో యిచ్చారు. అలాగే 2001సం॥లో "జనపత్రికై' వారు మద్రాసులో "జనసేవ" అవార్డును వీరికి యిచ్చి సత్కరించడం జరిగింది.

**గమనిక :** మీరు దానం చేసే ప్రతీ రూపాయికి 80జి (5), ఐ.టి. యాక్టు 1961 ప్రకారం ఇన్‌కంటాక్స్ మినహాయింపు కలదు. ఆశ్రమానికి మీరిచ్చే దానాన్ని ఇన్‌కంటాక్స్ రిపోర్టును ఫారమ్ 10బిలో చూపించుకొనవచ్చును. వృద్ధ ఆశ్రమానికి దానం యిచ్చే దాతలు ఈ **SBI A/c No. 30594218927** కు పంపగలరు.

**శ్రీమతి ఎం. సీతారత్నం** సొసైటీ ప్రెసిడెంట్
# 20-4/1-124బి, న్యూ రాజరాజేశ్వరిపేట, అమ్మవారి గుడిదగ్గర, విజయవాడ-15
**Contact No. : 9347339754, 8341360846**
E-mail : arunaoldagehome.org@gmail.com, Website : www.arunaoldagehome_org

జీవితమంటే బ్రతుకుటయే కాదు - బ్రతికించడం కూడాను !